# Andhra Jyothi

## నేటి నుంచే.. 2011 గ్రూప్-1 మెయిన్స్

- **172 పోస్టులు .. 8,760 మంది అభ్యర్థులు**
- **4 నగరాల్లో .. 22 పరీక్షా కేంద్రాలు**

హైదరాబాద్, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి): 2011 నాటి నోటిఫికేషన్‌కు సంబంధించిన గ్రూప్-1 మెయిన్స్ రీఎగ్జామ్స్ బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నెల 24 వరకు ఈ పరీక్షలను ఉదయం 10 గంటల నుంచి ఒంటి గంట వరకు నిర్వహిస్తారు. పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఏపీపీఎస్సీ తెలిపింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ పరీక్షలకు మొత్తం 8760 మంది అభ్యర్థులకు అర్హత లభించింది. ఉమ్మడి రాష్ట్రంలో 312 పోస్టులకు నోటిఫికేషన్ జారీకాగా.. రాష్ట్ర విభజన నేపథ్యంలో అందులో ఏపీకి 172 పోస్టులు కేటాయించారు. ఒక్కో పోస్టుకు 50 మందికి మెయిన్స్ రాసే అవకాశం ఉంటుంది. అప్పటి ప్రిలిమ్స్ ఫైనల్ కీ లో తప్పిదాల కారణంగా రివైజ్డ్ కీ విడుదల చేశారు. దీంతో కొత్తగా మరో 196 మందికి మెయిన్స్ రాసే అర్హత లభించింది. తాజా సవరణల అనంతరం చివరకు 172 పోస్టులకుగాను 8,760 మంది అభ్యర్థులకు మెయిన్స్ రాసే అవకాశం దక్కింది. ఆరు రోజులపాటు జరిగే ఈ పరీక్షల కోసం హైదరాబాద్, విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం నగరాల్లో 22 సెంటర్లు ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లో 11, విజయవాడలో 6, తిరుపతిలో 3, విశాఖపట్నంలో 2 సెంటర్లు ఏర్పాటు చేశారు.

### అభ్యర్థులకు సూచనలు..

- పరీక్షా కేంద్రంలోకి కాలిక్యులేటర్లు/ సైంటిఫిక్ కాలిక్యులేటర్లు తీసుకెళ్లేందుకు అనుమతిస్తారు. అయితే ప్రోగ్రామబుల్ కాలిక్యులేటర్లు, సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్‌ను అనుమతించరు.
- కాంపిటెంట్ అథారిటీ జారీ చేసిన గుర్తింపు పత్రాన్ని (ఫొటోతో ఐడీ) అభ్యర్థులు తీసుకెళ్లాలి.
- పరీక్ష హాలులోకి ప్లెయిన్ రైటింగ్ ప్యాడ్ తీసుకెళ్లేందుకు అనుమతిస్తారు. ఆ ప్యాడ్‌పై ఏవిధమైన రాతలు, చిహ్నాలు ఉండకూడదు.

### పరీక్షల షెడ్యూల్ ఇలా ...

| తేదీ | | సబ్జెక్టు |
|---|---|---|
| 14.09.2016 | బుధవారం | పేపర్-1 - జనరల్ ఎస్సే |
| 17.09.2016 | శనివారం | పేపర్-2 - హిస్టరీ అండ్ ఇండియన్ కాన్‌స్టిట్యూషన్ |
| 19.09.2016 | సోమవారం | పేపర్-3 - ఇండియన్ ఎకానమీ అండ్ ఏపీ ఎకానమీ |
| 21.09.2016 | బుధవారం | పేపర్-4 - సైన్స్ అండ్ టెక్నాలజీ |
| 23.09.2016 | శుక్రవారం | పేపర్-5 - డేటా అప్రీసియేషన్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్ |
| 24.09.2016 | శనివారం | జనరల్ ఇంగ్లీషు |